
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
శుక్రవారం 24 అక్టోబర్ 2025 పేజీలు 8





# ఆదర్శంగా..
## ఆకాంక్షింత బ్లాకులు

- సామాజిక, ఆర్థిక, మానవాభివృద్ధి సూచికల్లో పురోగతి..
- 40 సూచికల్లో ఇప్పటికే 25 సూచికల్లో 100 శాతం ప్రగతి
- మిగిలిన సూచికల్లోనూ సత్వర అభివృద్ధి..
- పెనుగంచిప్రోలు బ్లాకులో పర్యటించిన కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు

2



## కృష్ణాజిల్లాలో భారీ వర్షం

- జలమయం అయిన ప్రధాన రహదారులు
- తీవ్ర ఇబ్బందులకు గురి అయిన ప్రజలు

2 లో



దైవం దెయ్యంగా ఎందుకు మారిందో
## సమాధానం చెప్పాలి

- తిరువూరు నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలకు ఎన్నో కోట్ల రూపాయులు ఖర్చు పెట్టాను
- నా క్యారెక్టర్ ఎంటనేది నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు
- ఒక పని మొదలు పెడితే కాంప్రైజ్ అయ్యే నాయకుడ్ని కాదు.
- తనపై వచ్చిన ఆరోపణలపై ఎమ్మెల్యే విమర్శలన్నింటిని తిప్పి కొట్టిన ఎంపీ కేశినేని శివనాథ్

వివరాలు 2లో...

బ్రహ్మ లింగయ్య చెరువులో
## బోటింగ్ పాయింట్

ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

జోరువానలో యార్లగడ్డ పర్యటన

గన్నవరం, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ : బ్రహ్మ లింగయ్య చెరువులో బోటింగ్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ● 2లో..





(మొదటిపేజీ తరువాయి)



## కృష్ణాజిల్లాలో భారీ వర్షం

**జలమయం అయిన ప్రధాన రహదారులు**

**తీవ్ర ఇబ్బందులుకు గురి అయిన ప్రజలు**

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడన ప్రభావంతో కృష్ణాజిల్లాలో భారీ వర్షపాతాలు నమోదయ్యాయి. ఫలితంగా ప్రధాన రహదారులతో పాటు పల్లపు ప్రాంతాలు మొత్తం జలమయమయ్యాయి జనజీవనం స్తంభించిపోయింది రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అత్యధికంగా కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా నాగాయలంకలో 7.6 సెంటీమీటర్లు బంటుమిల్లిలో 5.6 సెంటీమీటర్లు ఘంటసాల లో 5.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా మిగిలిన మండలాల్లో 5 సెంటీమీటర్ల నుంచి ఒక సెంటీమీటర్ వరకు వర్షపాతాలు నమోదు అయ్యాయి.జిల్లాలో సగటు వర్షపాతం 3.4 సెంటీమీటర్లు కావడంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వరి పంటలతో పాటు ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. దీనిపై అధికార అప్రమత్తం కావాల్సివుంది.

## బ్రహ్మ లింగయ్య చెరువులో బోటింగ్ పాయింట్



గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలో గురువారం ఉదయం జోరు వానను సైతం లెక్కచేయకుండా వర్షంలో తడుస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో యార్లగడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 45 లక్షల ఖర్చుతో నిర్మించిన రెండు సిసి రోడ్లను యార్లగడ్డ ప్రారంభించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో తొలిసారిగా గొల్లపల్లి గ్రామంలో రూ.2.40 కోట్ల ఖర్చుతో చేపట్టిన మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి, రూ.24 లక్షల ఖర్చుతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి యార్లగడ్డ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ బ్రహ్మ లింగయ్య చెరువును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా ఇక్కడ బోటింగ్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వాన్ని పంపించగా, సానుకులంగా స్పందించిన ప్రభుత్వం ఫీజిబిలిటీ సర్వే జరుపుతున్నట్లు చెప్పారు. గన్నవరాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు గల అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. వివాదాల కతీతంగా ప్రజల ఆమోదంతో పలుచోట్ల రోడ్ల విస్తరణ చేపడుతున్నామని వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో కొండలు, గుట్టలు, చెరువుల్లో మట్టి దోచుకుంటూ గత 8 ఏళ్లుగా అక్రమాలకు పాల్పడిన వారిని వదిలే ప్రశ్న లేదని హెచ్చరించారు. ప్రభుత్వభూమిలు అక్రమణాలను సహించేది లేదని ఆక్రమణలను తొలగించి వాటిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. కోట్లు కూడ పెట్టుకోవడానికి తాను రాజకీయాల్లోకి రాలేదని ప్రజలకు సేవ చేసేందుకే వచ్చానని తెల్పి చెప్పారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరి సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సందర్భంగా రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నామంటూ ఇరువు రు మహిళలు తమ ఇబ్బందిని యార్లగడ్డ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన రూ. 5లక్షల ఖర్చుతో సిసి రోడ్లు నిర్మించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నరసయ్య, మాజీ ఛైర్మన్ కోటగిరి వరప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, టిడిపి నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, గుజ్జర్లపూడి బాబురావు, యనమదల సతీష్, అరుమళ్ళ కృష్ణారెడ్డి, జనసేన నాయకులు చిమటా రవి వర్మ, గ్రామ సర్పంచ్ గణపవరపు శాంతి, ఎంపీడీవో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం నాయకులు ట్రాక్టర్ల ర్యాలీతో యార్లగడ్డకు స్వాగతం పలికారు.

# ఆదర్శంగా.. ఆకాక్షింత బ్లాకులు

**పెనుగంచిప్రోలు అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లాలో ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద ఉన్న పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం ఆకాంక్షిత బ్లాకులను ఆదర్శ బ్లాకులుగా తీర్చిదిద్దేందుకు విశేష కృషిచేయడం జరుగుతోందని.. పెనుగంచిప్రోలులో 40 సూచికల్లో ఇప్పటికే 25 సూచికల్లో 100 శాతం పురోగతితో పాటు మిగిలిన సూచికల్లోనూ అభివృద్ధి చెంది ప్రగతి నమోదైనట్లు పెనుగంచిప్రోలు మండలంలో పర్యటించిన కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు అన్నారు. సెంట్రల్ వాటర్ మిషన్ డైరెక్టర్, కేంద్ర ప్రభారీ అధికారి అశోక్‌బాబు ఆకాంక్షిత మండలమైన పెనుగంచిప్రోలులో గురువారం విస్తృతంగా పర్యటించారు. తొలుత గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, అందుబాటులో ఉన్న ఔషధాలు, వ్యాక్సినేషన్ గది, ప్రసూతి వైద్య సేవల గది, వ్యాధి నిర్ధారణ కేంద్రం తదితరాలను పరిశీలించారు. ఆసుపత్రి ద్వారా అందుతున్న ప్రసూతి సేవలు, టీబీ వైద్య సేవలు, నిక్షయ్ మిత్రా ప్రచార కార్యక్రమం అమలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీ కాకాని వేంకటరత్నం ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. డ్రాపౌట్లు ఎవరైనా ఉన్నారా? వారిని తిరిగి బడికి వచ్చేందుకు ఏం చేస్తున్నారు? ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చే పేదల పిల్లలను సరైనవిధంగా గుర్తించి విద్య అందిస్తున్నారా? వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మక మెగా పీటీఎం కార్యక్రమం గురించి ఉపాధ్యాయులు వివరించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద అమలుచేస్తున్న మెనూను ప్రభారీ అధికారి పరిశీలించారు. అనంతరం గ్రామంలోని సక్షం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి.. చిన్నారులతో ముచ్చటించి, వారి నైపుణ్యాలను పరిశీలించారు. చిన్నారుల శారీరక అభివృద్ధితో పాటు మేధో అభివృద్ధికి అమలుచేస్తున్న ప్రణాళికలు, ఆటపాటల ద్వారా విద్యను అందిస్తున్న తీరును పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం మెనూతో పాటు న్యూట్రిషన్ కిట్లను పరిశీలించారు. గ్రామంలోని పశు చికిత్సా కేంద్రాన్ని సందర్శించి పాడి రైతులతో ముచ్చ టించారు. సంచార పశువైద్య శాల (1962 హెల్ప్‌లైన్)ను పరిశీలిం చారు. ఇప్పటికే గాలికుంటు వ్యాధికి 98 శాతం వ్యాక్సినేషన్ పూర్తయిందని, 75 శాతం రాయితీతో పశుగ్రాస విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఎన్విరాన్‌మెంటల్ కంట్రోల్డ్ పౌల్ట్రీ, యానిమల్ హాస్టల్స్, మినీ గోకులాలు తదితరాల గురించి కూడా అధికారులు వివరాలు అందించారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో పశు సంవర్ధక రంగం ద్వారా అధిక ఆదాయా లు పొందొచ్చని.. ఇందుకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందుబా టులో ఉంచిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభారీ అధికారి అశోక్‌బాబు రైతులకు సూచించారు. ముండ్లపాడు గ్రామంలోనూ అశోక్ బాబు పర్యటించారు.

**రెండు మండలాల్లో ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ**

క్షేత్రస్థాయి పర్యటన అనంతరం అశోక్‌బాబు ఎంపీడీవో కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, మానవాభివృద్ధి సూచికల్లో అభివృద్ధి సాధించేలా దేశ వ్యాప్తంగా 500 బ్లాక్‌లను కేంద్రం ప్రకటించగా.. ఇందులో ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు బ్లాక్‌లు/మండలాలు ఉన్నాయన్నారు. మిగిలిన మండలాలతో సమానంగా ప్రగతి సాధించేలా ప్రత్యేక దృష్టిపెట్టి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం జరుగుతోందన్నారు. వైద్య ఆరోగ్యం, విద్య, వ్యవసాయ–వ్యవసాయ అనుబంధ సేవలు, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధి ఇలా అయిదు ఇతివృత్తాలకు సంబంధించి మొత్తం 40 సూచికలు ఉన్నాయని.. ఈ సూచికల్లో ప్రగతిని ఎప్పటికప్పుడు మదిస్తూ.. మెరుగైన ప్రణాళికలను అమలుచేస్తూ ముందుకెళ్లడం జరుగుతోందని.. ఈ ప్రయాణంలో ఏవైనా చిన్నచిన్న సమస్యలు ఉంటే గుర్తించి సత్వరం పరిష్కరించేందుకు ఈ విధంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నట్లు వివరించారు. ఈ రెండు మండలాలు స్పెషల్ డ్రైవ్ కింద ఆరు సూచికల్లో (గర్భిణీల రిజిస్ట్రేషన్ – వైద్య సేవలు, హైపర్ టెన్షన్ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్, గర్భిణీలకు పోషకాహారం, భూసార పరీక్ష కార్డుల జారీ, స్వయం సహాయక సంఘాల రివాల్వింగ్ ఫండ్) 100 శాతం ఫలితాలు సాధించడంతో ఇటీవల నీతి ఆయోగ్ బంగారు పతకాలను కూడా సాధించినట్లు ఏబీపీ అధికారులు వివరించారు. త్వరలో పీహెచ్‌సికి రెగ్యులర్ డాక్టర్లు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, ఎంపీపీ ఎం.గాంధీ, జెడ్‌పీటీసీ వి.నాగమణి, పెనుగంచిప్రోలు సర్పంచ్ వి.పద్మకుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, పశుసంవర్ధక అధికారి డా. కె.విద్యాసాగర్, ఏబీపీ కోఆర్డినేటర్లు జి.మోహన్ సందీప్, పి.శ్రీనివాస్, ఎంపీడీవో జి.శ్రీను, తహసీల్దార్ శాంతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దైవం దెయ్యంగా ఎందుకు మారిందో సమాధానం చెప్పాలి



**తిరువూరు మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్ సహకారం వల్లే ఎమ్మెల్యేగా గెలిచానని వారు దైవంతో సమానం అంటూ చెప్పే తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావుకు దెయ్యంగా ఎందుకు కనిపిస్తున్నానో సమాధానం చెప్పాలంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. తిరువూరు రూరల్ మండలంలో అక్కపాలెం, మునకుళ్ల,వావిలాల, రాజుగూడెం, పెద్దవరం, ఎర్రమడు గ్రామాభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించేందుకు గురువారం ఆ గ్రామాల్లో పర్యటించిన ఎంపీ కేశినేని శివనాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ వావిలాల గ్రామం సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. తనపై తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి చేసిన విమర్శలను తిప్పి కొట్టారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, దుబ్బాక వెంకటేశ్వర్లు, ఫ్లీకా నాయక్, రాయన సుబ్బారావు ఆర్థిక పరిస్థితి ఎంటో అందరికీ తెలుసునన్నారు. వారంతా పార్టీలో కష్టపడి పదవులు సంపాదించుకున్నారని స్పష్టం చేశారు. విజయవాడ లో మండలాధ్యక్షులను తాను ప్రకటించ లేదని, ఎమ్మెల్యే కొలికపూడి ప్రకటించారని ఆ విషయం ఆయన మర్చిపోయినట్లు వున్నారన్నారు. విమర్శలు చేసే వాళ్లు సాక్ష్యాలు చూపించాలన్నారు. ఎవరు అవినీతికి పాల్పడినా, ఇసుక అక్రమ రవాణా చేసిన తెలుగుదేశం పార్టీ క్షమించదు, విడిచిపెట్టదని స్పష్టం చేశారు. దేవినేని అవినాష్ నాయకత్వంలో కోవర్టు లు, వైసిపి నాయకులు కలిసి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని, కోవర్ట్ లపై టిడిపి అధిష్టానం చర్యలు తీసుకుంటుందన్నారు. అక్రమ ఇసుక రవాణాలో దేవినేని అవినాష్ కు వాటా ఎంత వెళుతుందో తెలుసునన్నారు. మద్యం, ఇసుక, మట్టి తో అక్రమ వ్యాపారం చేసిన ఎవర్ని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. గత ప్రభుత్వ పాలనలో వైసిపి నాయకులు చేసిన స్కామ్స్ అన్ని బయటికి వస్తున్నాయని. ఈ స్కామ్స్ వెనక వున్న నాయకుడు ఎవరో కూడా బయటికి వస్తారని తెలిపారు. తన క్యారెక్టర్ ఎంటనేది తిరువూరు నియోజకవర్గ ప్రజలతో పాటు, ఎన్టీఆర్ జిల్లా ప్రజలందరికీ తెలుసునన్నారు. తన రాజకీయ ప్రస్థానం మొదలైన తిరువూరు నియోజకవర్గంలో గత నాలుగేళ్లలో సేవకార్యక్రమాలకు కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. విజయవాడకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఏర్పాటు చేసిన విజయవాడ ఉత్సవ్ భారీ నష్టాలతో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఒక పని అనుకుంటే వెనకడుగు వేసే లక్షణం లేదన్నారు. అలాంటిది ఐదు లక్షలు, పది లక్షల రూపాయిలు తీసుకున్నానని ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. తాను నిఖార్సైన తెలుగు దేశం నాయకుడినని తెలిపారు. అందుకే తనపై విమర్శలు చేసిన క్షణం నుంచి ప్రకంపనలు మొదలైయ్యాయన్నారు. పొద్దునే దేవినేని అవినాష్ లాగా, మధ్యాహ్నం పేర్ని నానిలాగా, సాయంత్రం కేశినేని నాని లాగా రాత్రికి స్వామి దాసు లాగా వుండే క్యారెక్టర్ కాదన్నారు. సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ను విమర్శించిన వాళ్లను విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కుటుంబాలను కేశినేని నాని తీవ్రంగా విమర్శించారు. అలాంటి విమర్శలు చేసిన వ్యక్తి ఫోటోలు పెట్టుకొన్న వాళ్లకి వైసిపి కోవర్ట్ లు పదవులు ఇవ్వాలంటే తెలుగుదేశం పార్టీ ఒప్పుకోదన్నారు. అలాంటి వైసిపి కోవర్ట్ లకు పదవులు కూడా ఇచ్చే పరిస్థితి వుండదన్నారు. వైసిపి నాయకులతో అంటకాగితే టిడిపి నాయకులు, కార్యకర్తలు ఊరుకునే పరిస్థితి లేదన్నారు. ఎక్కడి నుంచో వచ్చిన వారికి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు తెలియకపోవచ్చునన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆస్తులైనా పోగొట్టుకుంటారు కానీ ఆత్మాభిమానం కు అవమానం జరిగితే సహించరనే విషయం వైసిపి కోవర్టులు గమనించాలని సూచించారు. తిరువూరు ఎమ్మెల్యే దూకుడుకి అపరిపక్వత, రాజకీయ అవగాహన లేకపోవటమే కారణమన్నారు. అందుకే ప్రజలు, నాయకులు, మీడియాతో సఖ్యత లేదన్నారు. తాను అధిష్టానానికి ఇబ్బంది కలిగించే ఏ కార్యక్రమాలు చేపట్టనని, ఏ కార్యక్రమం చేసినా అధిష్టానానికి తెలియజేసే చేస్తానన్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కు ఫిర్యాదులు చేయటం మంచిదే అంటూ, అన్ని విషయాలు బయటికి వస్తాయన్నారు. తిరువూరు నియోజకవర్గంలో ఎలాంటి గ్రూపులు లేవని, వున్నది ఒకటే గ్రూపు అది సీఎం చంద్రబాబు గ్రూపు అని తెలిపారు. వైసిపి కోవర్టు ఎవరనేది ప్రజలందరికీ తెలుసు అన్నారు. తిరువూరు రూరల్ మండలంలో గ్రామాభివృద్ధి సమీక్ష పర్యటన పై ఎంపీ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే కు సమాచారం అందించామన్నారు. మండల పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ సమయంలో మండలపార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానించటం జరిగిందన్నారు. తిరువూరు తాను చేసిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు, సీఎంఆర్ ఎఫ్ లు ఇంకెవ్వరు ఇవ్వలేదన్నారు. తిరువూరు ఎమ్మెల్యే కి తెలుగుదేశం పార్టీ ఏమైపోయినా పర్వాలేదన్నారు. అధిష్టానం దగ్గరికి ఎవరికి ఇబ్బంది వుంటే వాళ్లు మాత్రమే వెళతారని తెలిపారు. ఇక అభివృద్ధి విషయంలో గత ఇరవై ఏళ్లుగా ఎవరు చేయని విధంగా విజయవాడ కు ఆరు ఆర్.వో.బిలు, ఆర్.యు.బి.లు రాబోతున్నాయన్నారు. రాబోయే మూడు నెలల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మొదలు కానున్నట్లు తెలిపారు. తిరువూరు లో లెదర్ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు స్థలం గుర్తించటం జరిగిందన్నారు. కట్టలేరు బ్రిడ్జ్, ఎ.కొండూరు –విసన్నపేట రహదారి సమస్యలు మూడు నెలల్లో పరిష్కరిస్తానన్నారు. ఈ సమావేశంలో తిరువూరు మండల పార్టీ అధ్యక్షుడు దుబ్బాక వెంకటేశ్వర్లు, జనసేన తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# తొలగించిన నిషేధిత భూములను ఫ్రీజింగ్ పెట్టడం మీరు చేసిన అభివృద్ధా...



## ఎవరెన్ని పార్టీలు మారారో నియోజకవర్గ ప్రజలకు తెలుసు

### వైసీపీ నాయకులు విమర్శ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మా నాయకుడు సింహాద్రి రమేష్ బాబు చేసిన పనులను మీ నాయకుడు చేసినట్టు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుగా ఉందని వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక వైయస్సార్ సిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి నాయకులు సింహాద్రి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గతంలో చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ఎమ్మెల్యే ఉన్న సమయంలో రైతుల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ సమస్యపై ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడి స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చుక్కల భూముల జాబితా నుంచి వాటిని తొలగించి రైతులుగా ఎంతో మేలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ వాటిని నిషేధిత జాబితాలో చేర్చడం మీ ఎమ్మెల్యే గొప్పతనమా అని ఎద్దేవా చేశారు. 18 నెలలైనా దీనిని పట్టించుకోలేని అసమర్థ నేత మీ ఎమ్మెల్యే అని అన్నారు. అవనిగడ్డ – కోడూరు రోడ్డుకి నిధులు తీసుకొచ్చి తమ నాయకుడు సింహాద్రి పనులు ప్రారంభించిన వాటిని తమ నాయకుడు చేసినట్టు గొప్పలు చెప్పుకోవడం వారికే చెల్లిందన్నారు. రూ.108 కోట్లతో ఎదురుమండి – ఏటి మొగ వారధిని మంజూరు చేయిస్తే ఇంతవరకు వాటిని పట్టించుకున్న దాఖలా లేదన్నారు. కోవిడ్ సమయంలో భయపడి పారిపోయిన ఘనత మీ నాయకుడిదైతే, ప్రాణాలకు తెగించి సేవలందించిన ఘనత మా సింహాద్రిదని చెప్పారు. అవనిగడ్డలో డయాలసిస్ కేంద్రాన్ని సింహాద్రి రమేష్ బాబు తీసుకొచ్చి డయాలసిస్ రోగులకు ఎంతో మేలు చేసిన విషయం గుర్తుపెట్టుకోవాలనీ వెంకటేశ్వరరావు హితవు పలికారు. పదవుల కోసం ఎవరెన్ని పార్టీలు మారారో నియోజకవర్గ ప్రజలకు తెలుసని చురకలంటించారు. మా నాయకుడు సింహాద్రి రమేష్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి), వైఎస్ఆర్పీపీ మండల అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, వైఎస్ఆర్పీపీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జయ్ గోపాల్(గోపి), కో–ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కర్(బాలు) పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లన్నీ జలమయం - నిండుకుండలా మురుగుకాల్వలు

### వర్షంతో జనజీవనం అస్తవ్యస్తం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** అల్పపీడన ప్రభావంతో చల్లపల్లి మండలంలో భారీ వర్షాలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వర్షం కురుస్తూనే ఉండటంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. రెండు రోజులుగా వర్షాలు కురువటంతో పల్లపు ప్రాంతాలు, పల్లపు రహదారులపై నీరుచేరింది. బుధవారం ఏడు మి.మీ వర్షపాతం నమోదుకాగా, గురువారం ఉదయం ఎనిమిదిన్నరకు తీసిన గణాంకాల ప్రకారం చల్లపల్లిలో 40.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ప్రధాన రహదారులపై సైతం నీరు నిలిచిపోగా, వాహనదారులు అసౌకర్యానికి గురయ్యారు. గత ప్రభుత్వం మౌళిక సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహించిన నూతన కాలనీలో రహదారుల నిర్మాణం జరగకపోవటంతో రోడ్లపై నీరునిలిచిపోయింది. పంచాయతీ అధికారులు నీటిముంపు ప్రాంతాల్లో తిరిగి నీటిని మళ్లించే చర్యలు చేపట్టారు. మరోవైపు మురుగుకాల్వలు నిండుకుండలా ప్రవహిస్తున్నాయి. పంటచేలల్లో వర్షపునీరు పెద్దఎత్తున మురుగు కాలువల్లోకి చేరటంతో డ్రైనేజీలు నిండుగా ఉన్నాయి.



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం కావాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో ముంపు సమస్య తలెత్తకుండా ఎక్కడికక్కడ తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రధానంగా డ్రైనేజీ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సూచించారు. తీర గ్రామాల్లో నీటి సంఘాల అధ్యక్షులు, డీసీ ప్రతినిధులను సమన్వయం చేసుకుని వర్షపు నీరు సక్రమంగా డ్రైనేజీల ద్వారా తొలగిపోయేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

## బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ డైరెక్టర్‌గా అంగర రంగనాథ్



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** రాష్ట్ర బీసీ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ డైరెక్టర్ గా అంగర రంగనాథ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. పెడన నియోజవర్గం బంటుమిల్లి గ్రామానికి చెందిన అంగర రంగనాథ్ ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులుగా ఉన్నారు. కరోనా కష్టకాలంలో తన సొంత నిధులతో గ్రామంలో ఇంటింటికి నిత్యవసరాలను ఉచితంగా అందించారు. వైఎస్ఆర్ పార్టీ హయంలో స్థానిక ఎన్నికల సందర్భంగా ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన, పోలీసుల అక్రమ కేసులు పెట్టిన పార్టీ శ్రేయస్సుకు అండగా నిలబడ్డారు. తనకు డైరెక్టర్ పదవికి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రంగనాథ్‌కు అభినందనలు తెలిపారు.

## ఎడతెరిపి లేని వర్షంతో ప్రజలు ఇబ్బందులు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో గురువారం కూడా వర్షాలు కొనసాగుతున్నాయి. అవనిగడ్డలో ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. దీంతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారి, రోడ్లు జలమయమయ్యాయి. వర్షం కారణంగా చలి తీవ్రత పెరగడంతో ప్రజలు ఇళ్లలోనే ఉండిపోతున్నారు. వేకువజాము నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గురువారం కురిసిన వర్షానికి అవనిగడ్డ ప్రధాన రహదారితో పాటు వీధులన్నీ కూడా నీటమునిగాయి. గోతులమయమైన రహదారులతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. కొన్ని పల్లపు ప్రాంతాలకు వర్షపు నీరు చేరగా పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాస్ నేతృత్వంలోని సిబ్బందిని రంగంలోకి దిగి నీటిని తొలగించే పనులు చేపట్టారు. వ్యవసాయ రంగంలోనూ వర్షం ప్రభావం కనపడుతోంది. పంట పొలాల్లో నీరు నిలవగా, వర్షం ఇంకా రెండు రోజులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం

### రూ.2.30,817లక్షలు



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్ లోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండిలను గురువారం లెక్కించారు. హుండి ఆదాయం రూ.2,30,817 లక్షల వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు అన్నారు. 17 ఏప్రిల్ నెలలో లెక్కించామని మళ్లీ ఇప్పుడు 6 నెలలకు. ఈ లెక్కింపు చేసినట్లుఆయన తెలిపారు. ఆలయ ఆవరణలో జరిగిన హుండిల లెక్కింపును గన్నవరం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కే.వి.అనురాధ పర్యవేక్షించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని అరుణ, అర్చకులు, సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

## శ్రీకొండలమ్మ ఆలయంలో లక్ష దీపోత్సవం



**గుడ్లవల్లేరు అక్టోబరు 23 మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు మండలం, వేమవరంలో వేంచేసియున్న శ్రీకొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో లక్ష దీపోత్సవం కార్యక్రమం గుడివాడ వాస్తవ్యులు ఇంటి రాము వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో జరుపబడింది. వారిని దేవస్థానం చైర్మన్ ఈడే మోహన్, కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు ఘనంగా సత్కరించారు.

## కార్తీకమాసంలో భక్తుల సౌకర్యార్థం

### ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు..




**గన్నవరం, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా భక్తులు పంచారామాల దర్శనానికి వెళ్తే సౌకర్యం కల్పించేందుకు గన్నవరం ఆర్టీసీ డిపో ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసింది. ఈ నెల 26, 27 తేదీలలో (ఆదివారం, సోమవారం) అలాగే నవంబర్ 2, 3, 9, 10, 16, 17 తేదీలలో ప్రత్యేక బస్సులు నడప బడనున్నాయి. బస్సు ఉదయం 3 గంటలకు గన్నవరం నుండి బయలుదేరి, అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట పంచారామాల శైవక్షేత్రాలను దర్శించుకుని అదే రోజు రాత్రికి తిరిగి గన్నవరం చేరుతుంది. చార్జీలు: సూపర్ లగ్జరీ (2+2 పుష్ బ్యాక్ సీట్లు) రూ.1150.. అల్ట్రా డీలక్స్ రూ.1080..గన్నవరం పరిసర ప్రాంతాల భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, వివరములకు: డిపో మేనేజర్ : 8790996090 అసిస్టెంట్ మేనేజర్ : 7382905633 నంబర్లలో సంప్రదించగలరని గన్నవరం డిపో మేనేజర్ కోరారు.

## భారీ వర్షాలపై గుడ్లవల్లేరులో కంట్రోల్ రూమ్



**గుడ్లవల్లేరు అక్టోబరు 23 మేజర్ న్యూస్:** కురుస్తున్న భారీ వర్షాలు, ఫ్లాష్ ఫ్లడ్స్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యల కోసం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినదని ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో 6 మంది పంచాయతీ కార్యదర్శుల ను నియమించామని, 24 గంటలు డ్యూటీలో ఉండి మండల పరిధిలో వర్షాలు, వరదలు, రహదారులు, గ్రామ పరిస్థితు లను పర్యవేక్షిస్తూ సంబంధిత అధికారులకు సమాచారం అందజేసి, అవసర మైనచో అధికారుల ద్వారా ప్రజలకు సహాయ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. మండల పరిధిలో ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో గ్రామ ప్రజలు గుడ్లవల్లేరు మండల పరి షత్ కార్యాలయ కంట్రోల్ రూమ్‌ను ఉదయం 6 గంటల నుండి మధ్యా హ్నం 2 గంటలవరకు ఎల్ లోహిత, బి.వాసవిలను ఫోన్ నెంబర్లు 6281436245, 8106272847 లకుబీ మధ్యాహ్నం 2 నుండి రాత్రి 10 గంటల వరకు కె.జగదీష్, కె.రఘు లను ఫోన్ నెంబర్లు 9553752134, 9014743111 లకుబీ రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఫోన్ నెం.7989137301, 9398858058 లకు సంప్రదించాలని ఎంపిడిఓ ఇమ్రాన్ తెలిపారు.

## రోడ్లపై నిలిచిన వర్షపునీరు తొలగింపు



**గుడ్లవల్లేరు అక్టోబరు 23 మేజర్ న్యూస్:** బుధ, గురువారాల్లో కురుస్తున్న భారీ వర్షా ల కారణంగా గుడ్లవ ల్లేరు గ్రామంలో వర్షపు నీరు రోడ్లపై చేరింది. తద్వారా ప్రజలు రాకపోకలకు ఆటం కములు కలుగుట పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ పర్యవేక్షణలో రోడ్లపై నిలిచిన వర్షపు నీరు డ్రైనేజీలోకి చేరేవిధంగా ఆటం కాలను తొలగించి రోడ్లపై నీరు నిల్వకుండా పారిశుద్ధ కార్మికులచే రోడ్లపై వర్షపునీరు తొలగిస్తూ వర్షంలో సైతం యుద్ధ ప్రాతిపదికన పని చేయించారు.

## శివాలయాల్లో కార్తీకశోభ



**చల్లపల్లి, మేజర్ న్యూస్:** కార్తీకమాసం కావటంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వర్షాలు కురుస్తున్న ప్పటికీ వేకువజామునే భక్తులు స్నానాలు ఆచరించి శివాల యాలకు వెళ్లి శివారాధనలో పాల్గొంటున్నారు. మహిమాన్విత శైవక్షేత్రం నడకుదురు శ్రీపృథ్వీశ్వర స్వామి వారి ఆలయానికి పరిసర గ్రామాల నుంచీ భక్తులు ఉదయాన్నే వెళుతున్నారు. కృష్ణానదిలో స్నానమా చరించి స్వామివారికి పూజలు చేస్తున్నారు. లక్ష్మీపురంలోని శ్రీదుర్గాపార్వతీ సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, అమ్మ వారికి కుంకుమార్చనలు, శివచాలీసా పారాయణం చేశారు. చల్లపల్లి శ్రీఅ న్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయం, పాగోలు శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు.

# నందివాడ క్లస్టర్లో ఆక్వా సాగు చేసి ప్రపంచానికి రోల్ మోడల్గా చూపించాలి

**రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ కార్యదర్శి బి. రాజశేఖర్**








**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వచ్చే 8 నెలల్లో నందివాడ క్లస్టర్లో ఆక్వా సాగు చేసి ప్రపంచానికి రోల్ మోడల్గా చూపించాలని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం ఉదయం నియోజకవర్గ కేంద్రమైన గుడివాడలో వికేఆర్ విఎన్ బి ఇంజనీరింగ్ కళాశాల ఫంక్షన్ హాలులో ఆక్వా ఎక్స్చేంజ్ ఆధ్వర్యంలో ఆంధ్ర ఆక్వా రైతుకు గ్లోబల్ గుర్తింపు లక్ష్యంగా డిజిటల్ ట్రేసబిలిటీతో నందివాడ ముందడుగు పేరుతో చేపట్టిన ఒక పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమానికి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ముఖ్యఅతిథిగా విచ్చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆక్వా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు సాధికారత సాధించాలని ముఖ్య ఉద్దేశంతో ఆక్వా సాగులో డిజిటల్ ట్రేసబిలిటీ లక్ష్యంగా పైలెట్ ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ విధించిన 50 శాతం పన్నుల కారణంగా రాష్ట్రంలో ఎక్కువగా ఆక్వా రంగంపై ప్రభావం చూపిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆక్వా సాగులో సుస్థిరత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారన్నారు. అందులో భాగంగానే ఆక్వా ఎక్స్చేంజి నందివాడ మండలం అరిపిరాలలో చేపట్టిన వినూత్న ఆక్వా సాగును 6 నెలల కిందటే సందర్శించడం జరిగిందన్నారు. ఆక్వా ఎక్స్చేంజి సంస్థ సుమారు 60 వేల ఎకరాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఐ ఓ టి పరికరాలతో ఆక్వా సాగు మోడల్ గా చేస్తుండడం శుభ పరిణామం అన్నారు. ఇటువంటి వినూత్న విధానాలను ఒకేసారి రాష్ట్రమంతా కాకుండా చిన్న ప్రాంతంలో అమలు చేశాక ఆ తదుపరి రాష్ట్రమంతా అమలు చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వా సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన ఆక్వా ఎక్స్చేంజి సంస్థ, ఆ పద్ధతిలో ఆక్వా సాగు చేస్తున్న అభ్యుదయ రైతు వి ఎల్ కుమార్ రాజు అభినందనీయులన్నారు. రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆంధ్ర ఆక్వా సాగు దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. నందివాడ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని ఈ అవకాశాన్ని ఆక్వా రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ చేపలు గానీ రొయ్యలు గానీ అమెరికా ఆస్ట్రేలియా చైనా తదితర దేశాలకు అమ్మాలంటే ఆ దేశాల నిబంధనల మేరకు ప్రమాణాల మేరకు ఉండాలన్నారు. అలా ధ్రువీకరణ పత్రం ఉంటేనే ఆ ఉత్పత్తులను వారు అంగీకరిస్తారని లేనిపక్షంలో తిరస్కరిస్తారన్నారు. గతంలో ఆక్వా సాగులో చాలా లాభాలు వచ్చేవని ఆక్వా సాగులో పెట్టుబడి, ముప్పు ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఒకసారి ఒక జబ్బు వస్తే మొత్తం నష్టం వచ్చే ప్రమాదం ఉందన్నారు. నూతన విధానం వలన పెట్టుబడి వ్యయం, విద్యుత్ చార్జీల వ్యయం తగ్గించి, సకాలంలో పంట కోత చాలా జాగ్రత్తగా పర్యవేక్షించవచ్చన్నారు. అంతేకాకుండా డిజిటల్ ట్రేసబులిటీ చేసుకుంటే బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని, భీమా కంపెనీలు భీమా చేస్తున్నాయన్నారు. మైక్రోస్కోప్ ద్వారా విత్తనపు రొయ్య ఆరోగ్యం సరిగా ఉందా లేదా పరీక్షించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు.రైతులందరూ ఒకసారి నందివాడ మండలంలోని అరిపిరాల గ్రామంలో ఏర్పాటుచేసిన నూతన సాంకేతిక ఆక్వా సాగును పరిశీలించాలన్నారు. రైతులందరూ ముందుకు రావాలని అందరికీ ఆక్వా సాగుపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. తొలి విడతగా నందివాడ మండలంలోని 6 గ్రామాలను ఒక కస్టర్గా ఏర్పాటు చేసి పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని, అందులో నందివాడ, పుట్టగుంట, అరిపిరాల, రామాపురం, వెన్ననపూడి, తుమ్మపల్లి గ్రామాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆక్వా సాగు చేయడం మంచి అవకాశమని, దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జలవనరులు, మత్స్య శాఖ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతుల నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఆక్వా రైతులు ఆక్వా ఆహారం (ఫీడ్) ఎక్కడ పెట్టుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్నారని, వారందరికీ గోదాములో పెట్టుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఎంతో ఉపయోగపడే కార్యక్రమం అన్నారు.రైతులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, కాలువలకు శిస్తు 500 రూపాయలు చెల్లిస్తున్నారని, వంటకాలువలు, డ్రైనేజీ కాలువలు కలిసిపోతున్నాయని, ఆక్వా సాగుకు మంచినీరు అందేలా చూడాలన్నారు.తొలుత ఆక్వా ఎక్స్చేంజి సంస్థ సహ వ్యవస్థాపకులు కిరణ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆక్వా సాగు ఎలా చేయాలో రైతులకు వివరించారు. పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సహకరించిన వెల్కమ్ ఫిషరీస్ అధినేత ఆనంద్ ను ఈ సందర్భంగా కార్యదర్శి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జెడి అయ్యా నాగరాజా, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, ఏపీ ఎస్ ఏ డి ఏ కార్పొరేషన్ డైరెక్టర్ రాజబాబు, స్థానిక నాయకులు శ్రీకాంత్, పలువురు ఆక్వా రైతులు మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో అన్న సమారాధనలు దైవ కార్యక్రమం

**బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కార్తీక మాసం పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ అన్నదానం చేయడం సముద్ర స్నానం, కార్తీకదీపం వెలిగించడం వంటి మూడు ముఖ్యమైన కార్యక్రమాలు చేయాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. గురువారం మచిలీపట్నం జగన్నాథ స్వామి దేవాలయం వద్ద అయినవోలు పార్థసాయి లైటింగ్ వారు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని బాలాజీ ప్రారంభించారు. భారీ వర్షంలో చలితో వణికిపోతున్నా పేదవారి ఆకలి ను చూసి తన తండ్రి అయినవోలు చలపతి పేరు మీద కుమారుడుసాయి అన్న సమారాధన ఏర్పాటు చేయడం దైవ కార్యక్రమంతో సమానమని బాలాజీ అన్నారు ఈ కార్యక్రమంలో అయినవోలు భాగ్యలక్ష్మి చలపతి కుటుంబ సభ్యులు, మాదిరెడ్డి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చింతలపాటి మురళీకృష్ణ కార్తీక్ పురాణం ప్రవచనాలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం రాబర్ట్ సన్ పేట మచిలీపట్నంలో గురువారం6.30నుండీ 7.30నిమషాలువరకు శ్రీ చింతలపాటి మురళీకృష్ణ కార్తీక్ పురాణం ప్రవచనాలు కార్యక్రమం నిర్వహించారు.ఇఓ సమ్మెట ఆంజనేయస్వామి,దేసు సుబ్రహ్మణ్యం, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్లను పరిశీలించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** తుఫాన్ కారణంగా ముంపుకు గురైన మురుగు డ్రెయిన్‌లను, కాల్వలను గురువారం పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పరిశీలించారు. బంటుమిల్లి మండలంలో పలు పంచాయతీలలో ప్రమాదకరంగా మారిన డ్రైన్‌లను, కాలువలను ఆయన పరిశీలించారు. రాష్ట్రానికి తుఫాను లేదా వాయుగుండం కావలి– మచిలీపట్నం మధ్యలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ నిపుణలు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో కోస్తా అంతటా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఇప్పటికే అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయని, ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. బంగాళాఖాతంలో తీవ్ర అల్ప ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పెడన నియోజకవర్గం ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పలు సూచన తెలియజేశారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయాలని భారీ వర్షం కారణంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, పెడన నియోజకవర్గం పరిధిలో తీర ప్రాంతం ఎక్కువ ఉన్నందున పిడుగులు పడే అవకాశాలు ఉన్నందున చెట్ల కింద నిలబడరాదని, సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలని, పాతబడిన భవనాల్లో నివాసం ఉండరాదని, లోతట్టు ప్రాంతాల వారు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని ఎటువంటి సమస్య లేకుండా కాల్వలలో పేరుకుపోయిన గుర్రప్ప డెక్కలను, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న వాటిని తొలగించి, నీటి ప్రవాహనికి ఆటంకం లేకుండా చూడాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా డీసీ చైర్మన్లకు నీటి సంఘం అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను ఆందోళన చెంద వద్దని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు, డీసీ చైర్మన్లు బొర్రా కాశీ, నీటి సంఘం అధ్యక్షులు,, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో కూటమిలో ప్రకంపనలు?

**అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో బయటపడ్డ విభేదాలు?**

**వైస్ చైర్మన్ పదవి ఇస్తానని మోసం ?**

**ప్రమాణ స్వీకారం చేయకుండా బాయ్ కట్ చేసిన జనసేన?**




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో కూటమిలో ప్రకంపనలు వచ్చాయి. కూటమిలో జనసేనకు ఎదురుదెబ్బ తగిలింది. జనసేనకు తెలుగుదేశం నుంచి తీవ్ర అవమానం ఎదురైంది. అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం మధ్య విభేదాలు బహిర్గతమయ్యాయి. మచిలీపట్నం అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ పదవి దక్కకపోవడంతో జనసేన నాయకులు కార్యక్రమం నుంచి బాయ్ కాట్ చేశారు. ప్రమాణ స్వీకార ప్రాంతం నుంచి బయటికి వచ్చి జన సైనికులు, నాయకులు నినాదాలు చేశారు. బాయకాట్ చేసిన వారిలో కొట్టే వెంకట్రావు, శాయన శివయ్య వేణు, తరుణ్, పలు డివిజన్ల జనసేన ఇన్చార్జిలు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ కావడంతోనే నాకు మొండి చేయి చూపారని వంపుగడల చౌదరి అన్నారు. మచిలీపట్నం ఆటోమే టిక్ పాలకవర్గంలో జనసేనకు వైస్ చైర్మన్ పదవి ఇస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు మోసం చేశారని జనసేన తరఫున నియమితులైన వంపుగడల చౌదరి ఆరోపించారు. 8 మంది డైరెక్టర్లలో ఒకడినైన తనకు వైస్ ఛైర్మన్ పదవి ఇస్తానని చెప్పి మోసం చేశారని జనసేనకు చెందిన వంపుగడల చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. పొత్తు ధర్మాన్ని విస్మరిస్తున్నారని ఆరోపించారు. మానాయకుడు ఆర్కే వచ్చిన తర్వాత తదుపరి చర్యలపై కార్యాచరణరూపొందిస్తామని పేర్కొన్నారు.

# నైనవరంలో భయానక రోడ్లు







### చిన్నపాటి వర్షానికే చిత్తడి చిత్తడిగా

### వాహనదారుల నరకయాతన

### పట్టించుకోని పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలంలోని పి.నైనవరంలో రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ఇప్పటికే చినుకుపడితే రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. దీంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టించుకోవాల్సిన పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో నైనవరంలోని రోడ్లకు పగుళ్ళు వచ్చాయి. దీంతో వర్షపు నీటిలో వాహనదారులు గుంతల రోడ్లలో పడి గాయాలపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచి పోవడంతో మట్టిరోడ్లు బురదకయ్యలుగా మారాయి. అంతర్గత రహదారులపై వర్షపునీరు నిలిచింది. వర్షంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాల వల్ల సరైన సమయంలో శానిటేషన్ చేపించక పోవటంతో డ్రైనేజీలో నీరు చేరటంతో మురుగు చేరటంవలన దోమల కాటుకు గ్రామంలో చాలామంది విషజ్వరాలతో ఆర్ఎంపి డాక్టర్ దగ్గరకు మెడికల్ షాపులకు జనం క్యూ కడుతున్నామని స్థాని కులు వాపోతున్నారు. ఇదంతా గ్రామ పంచాయతీ కార్యదర్శి గాని సర్పంచ్ కానీ చూసి కూడా పట్టించుకోవటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీ సిబ్బందికి అనేకసార్లు విన్నవించిన కనీసం పట్టించు కోపోవటం కొసమెరుపు. పి.నైనవరం గ్రామం మసీదు ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్లు గుంటలవల్ల , ఎంపి యూపి స్కూల్ ఎదురుగా ఉన్న డ్రైనేజీలో పిచ్చి మొక్కలు పెరగడం మురుగునీరు చేరటం వల్ల స్కూల్ పిల్లలకి దోమకాటు లేదా పాముల వల్ల ఏదైనా ప్రమాదం వాటిల్లుతుందేమోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ సిబ్బందికి అనేకసార్లు విన్నవించిన ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, పంచాయతీ సెక్రెటరీ, సర్పంచ్‌కి అనేకసార్లు చెప్పినా బ్లీచింగ్ కూడా చల్లించ లేని స్థితిలో ఉన్నారని గ్రామస్తులు వాపోతున్నారు. చూడాలి ఇప్పటికైనా అధ్వాన్న రోడ్లలో ప్యాచ్ వర్క్‌లతో పాటు మిగిలిన సమస్యలపై ద్రుష్టి సాధిస్తారో లేదోనని..

# భారీ వర్షానికి నీట మునిగిన ప్రధాన రహదారులు

### తహసీల్దార్ కార్యాలయంలోనికి నీరు చేయడంతో నీటిలోనే విధులు నిర్వహించిన రెవెన్యూ సిబ్బంది..

### లక్షలాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసినా యధావిధిగానే బస్టాండ్ పరిస్థితి





**పామర్రు మేజర్ న్యూస్ :** గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో ప్రధాన రహదారులు నీట మునిగాయి. ప్రధాన రహదారిలో నీరు నిలవడంతో పాటు స్థానిక తహసీల్దార్ కార్యాలయం, బస్టాండ్ ప్రాంగణం, చల్లపల్లి రోడ్డు, గుడివాడ రోడ్ లో మచిలీపట్నం – విజయవాడ జాతీయ రహదారిపై గల అండర్ పాస్ లోను పెద్ద ఎత్తున నీరు నిలబడటంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రధాన రహదారులు చెరువులను తలపించుతూ నీరు నిలబడటంతో ఈ మార్గాలలో ప్రయాణించే ప్రజలు, ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అలాగే స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణతో



పాటు కార్యాలయంలోనికి కూడా వర్షపు



చేరడంతో ఆ నీటిలోనే రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోనికి కూడా నీరు చేరింది. పక్కనే ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లోనికి కూడా నీరు రావడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవలనే బస్టాండ్ లో అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ డ్రైనేజీ సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో భారీ వర్షానికి తిరిగి నీరు చేరింది. గతంలో బస్టాండ్ ప్రాంగణం పల్లంగా ఉండి చిన్న వర్షానికే నీరు నిలబడుతూ ఉండేది. గురువారం కురిసిన భారీ వర్షానికి తిరిగి నీరు చేరడంతో లక్షలాది రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి చేసినా మళ్లీ అదే పరిస్థితి నెలకొందని ప్రయాణికులు వాపోతున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బందరు ఎంపీ బాలశౌరి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడన ప్రభావంతో మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న తీవ్ర వర్షాలు దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోక్‌సభ సభ్యులు వల్లభనేని బాలశౌరి విజ్ఞప్తి చేశారు. వర్షాల ప్రభావం కారణంగా సముద్రం, కాల్వలలోకి మత్స్యకారులు వెళ్లకూడదని హెచ్చరించారు. వాతావరణ శాఖ, మత్స్యశాఖ, స్థానిక అధికారులచే విడుదల చేసే హెచ్చరికలు, సూచనలు తప్పనిసరిగా పాటించవలసిందిగా సూచించారు. అదేవిధంగా, నియోజకవర్గంలోని సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, వర్షాల వల్ల సంభవించే నీటి నిల్వలు, వరద పరిస్థితులకు తక్షణమే స్పందించి సహాయ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తమ మండల, జిల్లా కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని కోరారు.ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడానికి ప్రభుత్వం, అధికారులతో సమన్వయం చేస్తూ అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని బాలశౌరి తెలిపారు.

## ఆలయ పునఃనిర్మాణానికి రూ.2.16 లక్షల విరాళం



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో జీర్ణావస్థకు చేరిన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం పునరుద్ధరణ నిమిత్తం పెదమద్దాలి గ్రామ వాస్తవ్యులు త్రిపురనేని వెంకట పరమేశ్వరరావు – రమాదేవి దంపతులు 2.16 లక్షల రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జన్ను వెంకటేశ్వరరావుకు గురువారం ఈ చెక్కును అందించారు. ఆలయ పునఃనిర్మాణానికి దాదాపు 80 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని, తమ వంతుగా దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందిస్తే మిగిలిన నిధులు ప్రభుత్వం దేవాదాయ శాఖ నుండి గ్రాంట్ గా అందజేస్తుందని ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు తెలిపారు. నిర్మాణానికి విరాళం అందించిన పరమేశ్వరరావు రమాదేవి దంపతులను ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.



## మద్యం దుకాణాలను పరిశీలించిన టీడీపీ నాయకులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం దుకాణాల్లో అధునాతన టెక్నాలజీతో నాణ్యత ప్రమాణాలతో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని ఏఎంసి చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు.గురువారం మధ్యాహ్నం స్థానిక మద్యం దుకాణాలకు వెళ్లి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ వారిచే స్వరక్ష యాప్ ద్వారా దుకాణం వద్ద బాటిల్స్ ను యాప్ లో పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు బాధ్యతగా జవాబు దారితనంగా పనిచేస్తున్నదని అనటానికి ఇది ఒక నిదర్శనం. వైసీపీ పార్టీ నాయకులు మద్యం కుంభకోణం నుండి బయటపడటానికి కూటమి ప్రభుత్వంపై సంతకాల సేకరణ అని ప్రజల దగ్గరకు వస్తున్నారు. వారి మాటలు నమ్మవద్దు అన్నారు. వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి ఎంతమంది చనిపోయారో ప్రజలందరికీ తెలుసన్నారు. దానిని మీడియాకు తెలియకుండా ఎలా చేశారు ప్రజలందరికీ తెలుసు. రాష్ట్రం కోసం లక్షల కోట్లు పెట్టుబడి తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం మానుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమములో ఘంటసాల రాజమోహన్రావు, పరుచూరి దుర్గాప్రసాద్, కంచర్ల ఆనంద్, మెగా వత్తు గోపి, నాగిడి రాంబాబు, షేక్ జామైల్, చెన్ను బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి దిశగా ముందడుగు



**జగ్గయ్యపేట: అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట మండల పరిషత్, పంచాయతీ రాజ్ అధికారులు, గ్రామ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించి పలు పంచాయతీలలో చేయవలసిన పనులను ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించారు.గత ప్రభుత్వంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాలను పరిశీలించి, అవి పూర్తిచేయడానికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో పాటు గ్రామ నాయకులతో చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, ఎంపీడీవో నితిన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భూరీ విరాళాలతో దేవస్థానాల జీర్ణోద్ధరణ



**గుడ్లవల్లేరు అక్టోబరు 23 మేజర్ న్యూస్ :** భూరి విరాళాలతో గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ గంగానమ్మ దేవస్థానాల జీర్ణోద్ధరణ పనులు పరుగులు తీస్తున్నాయి. గురువారం కొసరాజు వెంకట రామకష్ణారావు, సరోజనమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు కొసరాజు బాపయ్యచౌదరి, విజయ దంపతులు రూ.1,02,232, స్థానిక ఆర్యవైశ్య సంఘం వారు రూ.3,06,942 విరాళాలను అందించారు. కార్యక్రమంలో ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, డైరెక్టర్ వల్లభనేని బుడ్డిబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు వెనిగెళ్ల నాగేశ్వరరావు, కాగితం ఆదినారాయణ, దేవస్థాన ధర్మకర్తలు మురాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ గాంధీ, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం జోరున వర్షంల సైతం గాంధీ క్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయమండలి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరం ఆదినారాయణ మాట్లాడుతూ పేదలు సాగు చేస్తున్న భూములను, ఖాళీగా ఉన్న భూములను, రిజర్వు ఫారెస్ట్ భూములను, లంక భూములను 400ల సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేయించి లీజుకు ఇప్పించి, వాటి సేద్యానికి రుణాలు ఇప్పించి ఒక బృహత్తర వ్యవసాయ పథకాన్ని ఏర్పాటు చేశారన్నారు. తర్వాత ఆ భూములకు పట్టాలు ఇప్పించి, దాదాపు 20 వేల కుటుంబాలకు జీవనోపాధి కల్పించారన్నారు. రిజర్వ్ ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇప్పించేలా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారన్నారు. భూ సంస్కరణలతో మిగులు భూములు, చల్లపల్లి చక్కర ఫ్యాక్టరీ భూముల పంపిణీలో సక్రమంగా పంపిణీ జరిగేందుకు తోడ్పడ్డారని తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగుతున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), యర్రంశెట్టి సుబ్బారావు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మినారాయణ, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, కూటమి నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి, దేగల రాఘవ, చెన్ను బాబూరావు, గుగ్గిలం శ్యాం కుమార్, మొగల్ మురాద్, మండలి శేషు, కంచర్ల ఆనంద్, మైలా హరిబాబు, బచ్చు ఆదినారాయణ, బడే సుబ్బారావు, వాహేదుల్లా, కొండవీటి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలిపిన ఆటోడ్రైవర్లు





**గుడ్లవల్లేరు అక్టోబరు 23 మేజర్ న్యూస్:** అత్యంత మరమ్మతులకు గురైన ముదినేపల్లి - గుడ్లవల్లేరు రోడ్డుపై ఉన్న మోకాల్లోతు గోతుల్లోని వర్షపునీటిని శ్రీ కనకదుర్గా ఆటో వర్కర్స్ యూనియన్‌కు చెందిన ఆటో డ్రైవర్లు గురువారం తొలగించారు. జోరువానలో సైతం తమతో పాటు వాహన చోదకులకు ఆటంకంగా మారిన వర్షపునీటిని సమిష్టిగా తొలగించి సమాజం పట్ల తమకున్న సేవాతత్పరతను చాటుకున్నారు. ఈ గోతుల్లో వర్షపునీరు తిష్ట వేయటంతో లోతు ఎంత ఉందో తెలియని వాహన చోదకులు ఆ గోతుల్లో పడిపోయి తీవ్ర గాయాల పాలవుతున్నారు. ఒక వైపు ఉచిత బస్సు పథకంతో కిరాయిలు లేక తిప్పలు పడుతున్న ఆటో డ్రైవర్లకు మోకాలు లోతున ఉన్న రోడ్లు తమ ఆటోల రాకపోకలకు అగచాట్లు పట్టిస్తున్నాయి. గోరు చుట్టు మీద రోకటి పోటులా ఎడతెరిపి లేకుండా కొద్ది రోజుల నుంచి కురుస్తున్న కుండపోత వర్షాలతో ఆటో వర్కర్లకు జీవనోపాధి పూర్తిగా కరువైంది. కురుస్తున్న వర్షాలతో మోకాల్లోతులో ఉన్న రోడ్లపై గోతుల్లో వర్షపునీరు చేరుతుంది. రిపేర్లకు గురైన రోడ్లపై ఆ వర్షపునీటిని తొలగించకపోతే తమతో పాటు ప్రయాణికులకు ప్రమాదాలు వాటిల్లుతున్నాయని ఆటో డ్రైవర్లు అంటున్నారు. గుడ్లవల్లేరు %-% ముదినేపల్లి రోడ్డులో ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని ప్రయాణికులు కూడా వాపోతున్నారు. వాహన చోదకులకు తమ ప్రయాణంలో ప్రత్యక్ష నరకం కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిందంటే రోడ్లపై గోతుల్లో వర్షపునీరు చేరి ఎంత లోతు ఉందో తెలియక వాహన చోదకులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. వెంటనే ఈ రోడ్డును నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే ఈ రోడ్డును నిర్మాణం చేస్తున్న ప్రభుత్వ తీరు అగమ్య గోచరంగా ఉందని చెప్పటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. గుడ్లవల్లేరు నుంచి ముదినేపల్లి రోడ్డు పనులకు ప్రభుత్వం రూ2.50కోట్లను కేటాయించింది. ఆ రోడ్డు పనులను ప్రారంభించనున్నట్లు కొద్ది నెలల క్రితం అధికారులు తెలిపారు. కాని ఇంతవరకు ఆ పనుల నిర్వహణ జాడే లేకుండా పోయింది.

# ప్రతి పాటి రైతు పాల ఉత్పత్తులు పెంచుకోవాలి



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్:** ప్రతి పాడి రైతు పాల ఉత్పత్తులు పెంచుకోవచ్చునని విజయ పాల సొసైటీ చైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని ప్రాజెక్టు కామధేను ప్లాంట్ ఆవరణలో గురువారం హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని వేతన కార్యదర్శులకు 2024-2025 ఆర్థిక సంవత్సరంలో మొదటి విడతగా రూ.18,19,198 3,17,240 బోనస్ను చైర్మన్ చలసాని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి గేదెలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పెయ్యదూడ పుట్టే సిమెన్ గురించి,కృష్ణ మిల్క్ యూనియన్ వారు సబ్సిడీ ద్వారా కేవలం రూ.50 రూపాయలకే అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.జిల్లా మొత్తం మీద 1,24,54,238 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నట్లు చైర్మన్ చలసాని తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ పాల ఉత్పత్తిదారులకు గరిష్ట ధర, ధరవ్యత్యాసం బోనస్ తో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నది అని, పాల ఉత్పత్తిదారుల పశువులకు 20% ప్రోటీన్ కలిగిన పశుదాణా ను మార్కెట్ కంటే తక్కువ ధరకు మంచి పోషక విలువలు కలిగిన కాల్షియం,మినరల్ మిక్చర్ గోల్డ్ లను అందించడం జరుగుతుంది అని,పశువుల పాల దిగుబడి పెంపొందించాలి అనే లక్ష్యంతో మంచి మేలు జాతి ముర్రా వీర్యం (సేమన్)ను పాల ఉత్పత్తిదారుల పశువులకు అందించుట, ఉచితంగా నట్టలనివారణ డివార్మింగ్ మందులను, అత్యవసర సంచార పశు వైద్య సేవలు అందించడంతోపాటు, క్షీర బంధు, కళ్యాణమస్తు, ప్రతిభ వంటి పథకాలతో పాల ఉత్పత్తిదారుల కు అండగా నిలుస్తున్నది అని తెలిపారు. తదనంతరం వేతన కార్యదర్శి లు చైర్మన్ చలసాని ఆంజనేయులు ని శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, ప్రొక్యూర్మెంట్ జి ఎం పారీ, సంఘ అధ్యక్షులు, వేతన కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఆదర్శ గ్రామపంచాయతీగా పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీ






పెనుగంచిప్రోలు అక్టోబర్ 23 మేజర్ న్యూస్: ఎన్టీఆర్ జిల్లాలో అత్యుత్తమ గ్రామ పంచాయతీగా పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయతీలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. చక్కగా పారిశుధ్య నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్త, సేకరణ, రోడ్ల వెంట మొక్కల పెంపకం, రోడ్ల వెంట చెత్త కుప్పలు, పెంట దిబ్బ లు లేకుండా చేయడం, వీధి లైట్ల నిర్వహణ, మంచి నీటి సరఫరా, ఉత్తమ ప్రజా సేవల నిర్వహణ లో పెనుగంచిప్రోలు మేజర్ పంచాయతీ ఎన్టీఆర్ జిల్లాలో అత్యంత ఉత్తమ సేవలు అందించింది. పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి బుధవారం విజయవాడలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి షా చేతుల మీదుగా అత్యంత ఉత్తమ ప్రతిభా అవార్డు అందుకున్నారు. నందిగామ ఆర్ డి ఓ బాల కృష్ణ, జిల్లా పంచాయతీ అధికారిణి లావణ్య, పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి గొర్రె పాటి శ్యాం కుమార్, ఈ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మి షా మాట్లా డుతూ సర్పంచ్ పద్మకుమారికి అభినందనలు తెలిపారు. సర్పంచ్ పద్మ కుమారి మాట్లాడుతూ ఈ అవార్డు పవిత్ర పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలు గ్రామ ప్రజలకు అంకితం ఇస్తున్నానని చెప్పారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు పంచాయతీ కార్యదర్శి, సచివాల యు కార్యదర్శులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ప్రజలు అందించిన సహాయ సహకారంతో పెనుగంచిప్రోలు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని అన్నారు. పెనుగంచిప్రోలుకు ఉత్తమ అవార్డు రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ పద్మ కుమారికి అభినందనలు తెలుపుతున్నారు.

## ఔట్‌ఫాల్ డ్రైన్‌లో వర్షపు నీరు ప్రవాహం డ్రోన్‌తో పరిశీలన

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : ఔట్ ఫాల్ డ్రైన్ లో వర్షపు నీరు ప్రవాహం డ్రోన్‌తో పరిశీలించారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా టిక్కిల్ రోడ్డు, మదర్ తెరిసా జంక్షన్, పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డు, లయోలా కాలేజ్ రోడ్డు, ఈఎస్ఐ హాస్పిటల్ జంక్షన్, ఇన్నర్ రింగ్ రోడ్, 33 తూముల సెంటర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో వర్షపు నీరు ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డీసిల్టింగ్ పనులు ఎప్పటికప్పుడు జరుగుతుండాలని, కల్వర్ట్ ల వద్ద ప్రత్యేకంగా దృష్టి పెట్టి వ్యర్థాలను తొలగించాలని, కల్వర్టును పూర్తిస్థాయిలో మెయింటెనెన్స్ చేయాలని, 33 తుమ్ముల వద్ద గుర్రపు డెక్కలను తొలగించాలని, ఈఎస్ఐ జంక్షన్ వద్ద కిందకున్న కల్వర్టును లెవెల్ పెంచమని, ఔట్ ఫాల్ డ్రైన్ ను డ్రోన్ తో పరిశీలించి, ఎప్పటికప్పుడు డీసిల్టింగ్ చేసుకుంటూ, వర్షపునీటి ప్రవాహంలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.



తదుపరి ధర్నా చౌక్ వద్దగల అన్న కాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ప్రతిరోజు నిర్దేశిత సమయానికి అన్నా క్యాంటీన్‌ను తెరుస్తున్నారా, ఆహారంలో నాణ్యత ఉంటుందా, పారిశుధ్య నిర్వహణ ఎలా ఉంటుంది, తాగునీరు అందుబాటులో ఉంటుందా వంటి అంశాలను అక్కడ వచ్చిన ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. ఇంకా అన్న క్యాంటీన్ మెరుగుదలకు వారి అభిప్రాయ లను తెలుసుకున్నారు. ప్రతిరోజు క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి వారి అభిప్రాయాలను తెలపాలని వారిని కోరారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, సిబ్బంది పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా

విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 54 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఆరవ ఆడిషనల్ జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్‌లో ప్రవేశపెట్ట గా, గౌరవ న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 54 మందిలో 12 మందికి ఒకొ క్కరికి రూ.15,000/- చొప్పున 1,80,000/- మిగిలిన 42 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున రూ.4,20,000/- మొత్తం 54 మందికి రూ.6,00,000/- జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

# పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌస్





విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : దేశ రక్షణ, అంతర్గత పరిరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ కోసం అరాచక శక్తుల అణచివేసే క్రమంలో విధి నిర్వహణలో అశువులు బాసిన అమర పోలీసు వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగనిరతికి చిహ్నంగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ విధి నిర్వహణలో పోలీసు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ సమాజ సేవలో ధైర్యసాహసాలు ప్రదర్శించి వారి ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమర వీరుల అత్యున్నత త్యాగనిరతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన "పోలీసు అమర వీరుల సంస్మరణ దినం" జరుపుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌ. డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ది. 21.10.2025వ తేదీ నుండి ది.31.10.2025వ తేదీ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను వివిధ అంశాలపై రూపొందించిన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం వారోత్సవాలలో భాగంగా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలలోని విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో చేయు విధుల గురించి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులకు పోలీస్ శాఖలో ఆధునిక పద్ధతిలో ఉపయోగిస్తున్న ఆయుధాలు, సైబర్ క్రైమ్ నేరాలను ఏవిధంగా చేదిస్తున్నాము. వైర్ లెస్ సెట్‌ను ఏ విధంగా ఉపయోగించాలి, కాల్స్ ఏవిధంగా మాట్లాడుతారు, ఫిర్యాదులను ఏవిధంగా స్వీకరించి బాధితులతో ఏవిధంగా మాట్లాడుతారు, పోలీస్ స్టేషన్ లోని రికార్డ్స్ లను గురించి, పోలీసు వారు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ముందుకు వెళ్తున్నామని అనే విషయాలపై విద్యార్థులకు తెలియజేసి అవగాహన కలిగించడం జరుగుతుందని తెలియజేశారు.

## ఐష్టా టెన్నిస్ టోర్నమెంట్‌లో వీఎంసీ ఉద్యోగి ఛాంపియన్



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : అక్టోబర్ 13-17, 2025 వరకు ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం లో జరిగిన ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నమెంట్లో 350 డబుల్స్ విభాగంలో విజయవాడ కార్పొరేషన్ ఎస్టేట్ సెక్షన్‌లో పనిచేస్తున్న అడ్మిన్ సెక్రెటరీ రామకూరి రాంబాబు మహేష్ తో (విజయనగరం) జోడి కలిసి డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు. రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో పలు టోర్నమెంట్‌లో పాల్గొని విజయం సాధిస్తున్న అడ్మిన్ సెక్రెటరీ రామకూరి రాంబాబు ని విజయవాడ నగర మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర అభినందించారు.

## ఉత్సాహంగా జిల్లా యువజనోత్సవాలు



విజయవాడ, మేజర్ న్యూస్ : అద్భుత ప్రదర్శనలు, ఆకట్టుకునే నృత్యాలు, యువత కేరింతల మధ్య ఎన్టీఆర్ జిల్లా యువజనోత్సవాలు ఉత్సాహభరితవాతావరణంలో జరిగాయి. యువజన సర్వీసుల శాఖ, స్టెప్, క్రిషి ఆధ్వర్యంలో విజయవాడ కేబీఎన్ కళాశాలలో గురువారం జరిగిన ఎన్టీఆర్ జిల్లా యువజనోత్సవాలకు విజయవాడ ఆర్డీఓ కె. చైతన్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ... యువత తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి యువజనోత్సవాలు మంచి వేదికన్నారు. జిల్లా యువత.. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో బహుమతులు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లా యువజన సంక్షేమాధికారి %డ% ముఖ్య కార్యనిర్వహణాధికారి యు. శ్రీనివాసరావు మాట్లాడుతూ... జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన వారికి, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రతి ఏటా జనవరి నెలలో న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి యువజనోత్సవాలలో పాల్గొనే అవకాశం ఉంటుందని చెప్పారు. జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన వివిధ కళాశాలల విద్యార్థులు బృందగానం, నృత్యం, చిత్రలేఖనం వంటి అంశాలలో పోటీపడ్డారు. అద్భుత ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. అబ్బురపరిచే ప్రదర్శనలను చూసి యువత కేరింతలు కొట్టారు. జానపద గీతాల విభాగంలో ఎం. సింధు రాజేశ్వరి బృందం మొదటి స్థానంలో నిలవగా, టి.కిరణ్ బృందం ద్వితీయ స్థానంలో నిలిచింది. జానపద నృత్యం విభాగంలో విఘ్నేష్ కార్తికేయ బృందం మొదటి బహుమతిని, కౌశిక్ బృందం రెండో బహుమతిని దక్కించుకున్నాయి. సైన్స్ మేళలో కే అఖిల బృందం తొలి స్థానంలో, సిహెచ్. హాసిని బృందం ద్వితీయ స్థానంలో నిలిచాయి. స్టోరీ రైటింగ్ లో కే. బాల మణి ప్రసాద్ ప్రథమ బహుమతిని, కె.ప్రదీప్ కుమార్ ద్వితీయ బహుమతిని పొందారు. పోయెట్రీలో ఎం. శ్రీలేఖ, వి. వర్షిణి మొదటి,రెండు స్థానాలు పొందగా, చిత్రలేఖనంలో డి. సుధీక్ష, ఎం. శ్రీ వైష్ణవి, డిక్లమేషన్లో కే.శ్రావణి, ఎస్కే నదియా ప్రథమ ద్వితీయ బహుమతులు పొందారు. విజేతలకు విజయవాడ ఆర్డీఓ కే.చైతన్య, మై భారత్, యూత్ ఆఫీసర్ సుంకర రాము మెమెంటోలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ప్రిన్సిపల్ జి.కృష్ణవేణి, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ టి. శ్రీనివాస్, స్టెప్ క్రిషి మేనేజర్ డి.సుబ్బారావు, యువజన సర్వీసుల శాఖ ఫీల్డ్ ఆఫీసర్ అభిజ్ఞాన్, సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.





# గురుకులాల్లో ప్రకృతి సాగు పోషకాలతో ఆరోగ్యం బాగుంటుంది







**ప్రయోగాత్మకంగా వెజిటబుల్ ఏటీఎం, కిచెన్ గార్డెన్ల ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ వినూత్న ఆలోచన**

**ఏ.కొండూరు మండలంలో పర్యటన**

**కృష్ణారావు పాలెం గురుకులం,**
**ఏ.కొండూరు ధాన్యం సేకరణ కేంద్రం పరిశీలన**

**ధాన్యం సేకరణ షెడ్యూల్‌కు 7337559375 వాట్సాప్ నెంబర్**

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** గురుకుల విద్యార్థుల కు పోషకాలతో కూడిన ఆహారం అందించడానికి, పంట ద్వారా ఆదాయం పొందడానికి కిచెన్ గార్డెన్, వెజిటబుల్ ఎటిఎం దోహదం చేస్తాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. గురువారం ఏ. కొండూరు మండలంలో కలెక్టర్ పర్యటించారు. కృష్ణారావు పాలెం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, రామన్న పాలెంలో ప్రకృతి వ్యవసాయ పొలాలు, ఏ.కొండూరులో రైస్ మిల్లు, ధాన్యం సేకరణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలోని 12 గురుకులాలలో ఏడు గురుకులాలను ప్రకృతి సాగుకు అనుకూలమని గుర్తించామని, వీటిలో నాలుగు గురుకులాల్లో ప్రకృతి సాగు ప్రారంభించామని చెప్పారు. దుంప జాతులు, తీగ జాతులు, ఆకుకూరలు సహా 22 రకాల కూరగాయలను సహజ సిద్ధంగా పెంచుతున్నామన్నారు. తెగుళ్ల నివారణకు ద్రవ జీవామృతం, ఘనజీవామృతం వాడుతున్నామని, రసాయన మందులు లేకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నామని తెలిపారు. గురుకుల విద్యార్థులకు అవసరమైన, పోషక విలువలతో కూడిన కూరగాయలు లభించడమే కాక వీటి ద్వారా ఆదాయాన్ని కూడా ఆర్జించ వచ్చని తెలిపారు. మొదటి నెలలో పాలకూర, రెండవ నెలలో తోటకూర, మూడవ నెలలో మిరప వంగ, బెండ, నాలుగవ నెలలో క్యారెట్‌ఇలా ఒక్కో నెలలో ఒక్కో పంటతో ఆదాయం పొందే వెజిటబుల్ ఎటిఎం విధానం అమలు చేస్తున్నామన్నారు. ఈ ప్రకృతి సాగులో విద్యార్థులను కూడా భాగస్వాముల్ని చేస్తున్నామని వరికి సాగు పద్ధతులు, పోషకాలపై అవగాహన వస్తుందన్నారు. విద్యార్థిను ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఐరన్ అధికంగా ఉండే మునగ, బొప్పాయి కూడా సాగు చేస్తున్నామన్నారు. ఏ. కొండూరులో రైస్ మిల్లును పరిశీలించి రైతు సేవ కేంద్రాలకు సకాలంలో గోనె సంచులు పంపాలని ఆదేశించారు. రామన్నపాలెంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో దాదాపు 30 రకాల పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, దుంప, తీగ జాతులను పండిస్తున్న కే. ప్రశాంత్ అనే రైతు పొలాన్ని పరిశీలించారు. ప్రధాన పంట ఖర్చును అంతర పంటల ద్వారా పొందే విధానాన్ని, ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏ. కొండూరులో వరి ధాన్య సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం సేకరణ షెడ్యూల్ ను వాట్సాప్ ద్వారా పొందవచ్చని తెలిపారు. 7337559375 నెంబర్ కు ఈ క్రాప్ లో నమోదైన రైతు ఆధార్ నెంబర్ పంపితే, శాంపిల్ టెస్టింగ్, సేకరణ తేదీ సమాచారాన్ని వాట్సాప్ ద్వారా తెలియజేస్తామన్నారు. వాట్సప్ లేని రైతులు వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ సమాచారం పొందవచ్చని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమాచారం కోసం 1967 టోల్ ఫ్రీ నెంబర్ ను లేదా జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 7702003571ను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డిఓ కే. మాధురి, ఏపీ సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వై.శంకర్ నాయక్, తహసీల్దార్ కె. లక్ష్మి, డిఎంఎం నాగేశ్వరమ్మ వైద్యాధికారి దివ్య, ఎంఈఓ కేశవరావు, ఎంపీడీవో పి శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ కే సిద్దయ్య పలువురు పాల్గొన్నారు.

## పేదలకు వరం... ముఖ్యమంత్రి సహాయ నిధి





**పామర్రు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరం లాంటిదని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు టౌన్ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఆయన స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిది సంజీవని వంటిదని పేర్కొన్నారు. నియోజవర్గం లో ఇప్పటికే వందలాదిమందికి దాదాపు రెండు కోట్ల రూపాయల వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పామర్రు టౌన్ లో పరసా శివ శంకర్ కు 3,54,250 రూపాయలు, ఆరేపల్లి వెంకట కృష్ణారావు కు 1,29,356 రూపాయల వంతున ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాగా ఆ చెక్కులను లబ్ధిదారుల గృహాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయా లబ్ధిదారులను ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో సాగునీటి సరఫరా

**ఎత్తిపోతల పథకాలకు పూర్వవైభవం**

**ఐడీసీ డైరెక్టర్ అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని**

**అధికారులతో కలిసి లిఫ్ట్‌ల పరిశీలన**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** రైతులకు సకాలంలో సవ్యంగా సాగునీటి సరఫరాకు చర్యలు తీసుకునే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సహకారంతో ఎత్తిపోతల పథకాలకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో పలు ఎత్తిపోతల పథకాలను ఆమె ఐడీసీ అధికారులతో గురువారం పరిశీలించారు. జి.కొండూరు మండలంలో హావేలి ముత్యాలంపాడు, మైలవరం మండలం లోని దాసుళ్లపాలెం, విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి, మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామాల్లో ఆయా చెరువులకు, వాటి పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాలను అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని గురువారం పరిశీలించారు.జోరున వర్షం పడుతున్నప్పటికీ ఆమె పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా అక్కడి పంపు హౌస్లు, కాలక్రమంలో అవి నిధుల సౌలభ్యత, నిర్వహణ లేక నిరుపయోగంగా ఉన్న వైనాన్ని గుర్తించారు. కొన్ని చోట్ల మోటార్లు తుప్పు పట్టి శిథిలావస్థకు చేసిన స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఐడీసీ డైరెక్టర్ అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను పూర్తిగా విస్మరించిందన్నారు. దీనివల్ల వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించే అన్నదాతలు సాగునీటి ఇబ్బందులతో ఎన్నో అవస్థలు పడ్డారన్నారు.కానీ సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎత్తిపోతల పథకాల నిర్వహణకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రైతులకు సాగునీటి అవస్థలు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు అన్నీ సవ్యంగా పని చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐడీసీ ఈఈ చెన్నయ్య రెడ్డి, ఏఈఈ విజయ్ చంద్ర, ఏఈ అజయ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ అన్వర్, మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెమ్ సురేష్, టీడీపీ సీనియర్ నేతలు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), బొజడ్ల పవన్, ఆతుకూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఈమని శ్రీను, చల్లా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్ యార్డ్ ఛైర్పర్సన్‌గా అనంతలక్ష్మి ప్రమాణ స్వీకారం



**పెడన, మేజర్ న్యూస్ :** మార్కెట్ యార్డ్ చైర్పర్సన్‌గా భీముని అనంతలక్ష్మి నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి సమాచారం వచ్చిందని మచిలీపట్నం జనసేన పార్టీ నాయకులు వికృతి శ్రీనివాసబాబు (కొరియర్ శీను) తెలిపారు ఈ మేరకు మార్కెట్ యార్డులో శుక్రవారం సాయంత్రం 6:30 కు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వైభవంగా స్థానిక ఎమ్మెల్యే పర్యవేక్షణలో జరుగును అని తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు భారీగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరినారు. జనసేన పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన మచిలీపట్నం జనసేన నాయకులు కొరియర్ శ్రీను సోదరీమణి అవటం విశేషం. మార్కెట్ యార్డ్ జనసేన పార్టీకి కేటాయించినందుకు ఆ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999